# మోదీ.. రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?

- కులం, మతం పేరిట యువతను రెచ్చగొట్టేందుకు కుట్రలు
- తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే విద్య, ఉద్యోగ అవకాశాలు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- జేఎన్టీయూ కళాశాల మంజూరుపై విద్యార్థుల కృతజ్ఞత ర్యాలీ


సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, అక్టోబర్ 6 : దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో ప్రధాని మోదీ విఫలమయ్యారని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు ప్రకటించారని, ఆ హామీ ఏమైందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మోదీని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌కు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు శుక్రవారం బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. మెట్టుగడ్డ నుంచి ప్రారంభమైన ర్యాలీలో పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొని తెలంగాణ చౌరస్తా వరకు నిర్వహించగా ఈ సందర్భంగా థ్యాంకూ సీఎం సార్, థ్యాంకూ శీనన్న అన్న నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో విఫలమైన బీజేపీ నాయకులు కులం,మతం పేరిట యువతను రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని, పొరపాటున కూడా యువత వారి మాయలో పడొద్దని సూచించారు. యాదాద్రి, మన్యంకొండ లాంటి అనేక ఆలయాలను తెలంగాణ ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. గూగుల్, ఆపిల్‌లాంటి ప్రఖ్యాత కంపెనీలకు తెలంగాణకు తీసుకొచ్చి రాష్ట్ర యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగాలను కల్పిస్తోందని, మహబూబ్‌నగర్ లాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వచ్చిన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ద్వారా స్థానికంగానే నాణ్యమైన ఉచిత ఇంజినీరింగ్ విద్య చదివి ఇక్కడే పెద్దపెద్ద ఐటీ ఉద్యోగాలు చేసుకోనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. 70 ఏండ్లలో ఒక్క ఇంజినీరింగ్, మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని వారు ఇప్పుడు ఎన్నికల వేళ మాయమాటలు చెప్పేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశంలోనే అత్యధిక పంటలు పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, త్వరలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లా మొత్తం సాగులోకి వచ్చేలా కృషి చేస్తామని ప్రకటించారు. అత్యధిక పరిశ్రమలను తీసుకువచ్చి స్థానికంగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటానికి విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్వీ నాయకులు శివ, నాని, సత్యపాల్, మనీశ్‌గౌడ్, పవన్, వినయ్, సాయి, శ్రీకాంత్‌తోపాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

## అన్ని రంగాల్లో అభివృద్ధి

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 6 : మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో సింథటిక్ ట్రాక్, వాలీబాల్ అకాడమీ హాస్టల్ భవన నిర్మాణానికి పనులకు భూమిపూజ, మున్సిపాలిటీ ఆవరణలో నిర్మించిన కళాభారతిని ప్రారంభించారు. అదే విధంగా వీరన్నపేట కమ్యూనిటీ హాల్, పాతతోట ఎస్సీ కమ్యూనిటీ హాల్, పాల్‌కొండ సమీపంలో బైపాస్‌పాస్‌రోడ్డు ఫుట్‌పాత్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వన్‌టౌన్ జంక్షన్ నిర్మాణ పనులు, పాతపాలమూరు రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి, కోయిలకొండ ఎక్స్‌రోడ్డు సమీపం స్లాటర్ హౌస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు మహబూబ్‌నగర్ అతిథ్యం ఇవ్వనుందన్నారు. మున్సిపాలిటీ ఆవరణలో కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకునేందుకు కొత్త సాంకేతికతో కళాభారతి నిర్మించామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటిగణేశ్‌తోపాటు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***టూరిజం హబ్‌గా మైసమ్మ ఆలయం..***

నవాబ్‌పేట, అక్టోబర్ 6 : ఫత్తేపూర్ మైసమ్మ ఆలయాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని ఫత్తేపూర్ మైసమ్మ ఆలయ ఆవరణలో రూ.కోటితో నిర్మించనున్న సామూహిక భవనం, మీటింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ ఆవరణలో అతిథి భవనం, రోప్‌వే, భక్తులకు కాటేజీలు నిర్మించేందుకు రూ.15కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు.

## కాంగ్రెస్,బీజే పీలనునమ్మొ ద్దు

హన్వాడ, అక్టోబర్ 6 : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోతే మళ్లీ అరిగోస పడతామని, ప్రజలు వారితో జాగ్రత్తగా ఉండాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట, దాచక్‌పల్లి, టంకర, గుడ్డిమల్కాపురం, రాంనాయక్‌తండా, బుద్ధారం, కారంతండా, హన్వాడ, సల్లోనిపల్లి గ్రామాల్లో రూ.18 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మనతో పోటీ పడే వారేలేరన్నారు. అందుకే సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, ఎంపీడీవో ధనుంజయగౌడ్, తాసీల్దార్ కిష్టానాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాజుయాదవ్‌తోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం అండ

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 6 : దివ్యాంగులకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటూ వారి జీవనోపాధికి రూ.4016 పింఛన్ అందిస్తున్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన పది మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4016 పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి గుర్తు చేశారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ ఇన్‌చార్జి అధికారి జ్యోతి, ముడా చైర్మన్ వెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శాతన్నయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్ పాల్గొన్నారు.

# సీఎంకేసీ ఆర్‌తోనేఅభి వృద్ధి

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి


బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

మూసాపేట, అక్టోబర్ 6 : సీఎం కేసీఆర్ అభివృద్ధి కోసం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని నిధులు వేగంగా మంజూరు చేస్తున్నందుకే గ్రామాలకు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. వనపర్తి నియోజకవర్గం, మూసాపేట మండలంలోని మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామం నుంచి నిజాలాపూర్ వరకు బీటీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో ముదిరాజ్ సామూహిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం 25మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంతకుముందు నిజాలాపూర్ గ్రామంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ గ్రామస్తులతోపాటు కలిసి మంత్రికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. మహ్మద్‌హుస్సేన్‌పల్లిలో గ్రామస్తులు మంత్రిపై పూల చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగెస్, బీజేపీ పార్టీల వారు అయితే ఏ పథకం అమలు చేయాలన్నా, ఏ పనులు మంజూరు చేయాలన్నా, అందుకు నిధులు మంజూరు కావాలన్నా ప్రతి విషయానికి ఢిల్లీ పెద్దలను అడిగి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఆ సమయంలో ఉన్న పుణ్యకాలం గడిచిపోతుందని, అదే మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందంటే చాలు ఏ మాత్రం ఆలోచించకుండా సంతకం పెట్టి నిధులు మంజూరు చేస్తారని చెప్పారు. తెలంగాణలో స్వయం పాలన ఉన్నందుకే దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని వివరించారు.


జీపీ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

- మార్కండేయ రిజర్వాయర్‌తో సాగు, తాగునీరు
- పదేండ్ల ప్రస్థానం పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి, అక్టోబర్ 6 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెసోళ్లు చెప్పే కళ్ల బొల్లి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పదేండ్ల ప్రస్థానంలో భాగంగా శుక్రవారం బిజినేపల్లి మండలంలోని ఊడ్గులకుంట తండా, కీమ్యాతండా, పెద్దతండా, వసురాంతండా, పోలేపల్లి, బోయపూర్, బిజినేపల్లి గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెసోళ్లు చెప్పే మాయమాటలు నమ్మవద్దని సూచించారు. కేఎల్ఐ ద్వారా సాగునీరు అందని గ్రామాలు, తండాల రైతుల పంట పొలాలకు నీటిని అందించేందుకు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి రూ.100 కోట్ల వ్యయంతో మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టమన్నారు. ఈ రిజర్వాయర్‌ను ఈనెల చివరిలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో 17 తండాలు, 5 గ్రామాల రైతు పొలాలకు సుమారు 7 వేల ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. గతంలో తండాల ప్రజలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేవారని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పలు తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. బిజినేపల్లి మండలంలో గిరిజన తండాలు ఎక్కువగా ఉండడం వల్ల త్వరలో తండావాసులకోసం గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంతో సాగు, తాగునీరు లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం రైతులకు 24 గంటల కరెంటు, రైతుబీమా, రైతుబంధు ఇవ్వడం జరుగుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మయ్య, పులేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బాలరాజుగౌడ్, విజయ్, బాలస్వామి, శంకర్‌నాయక్, రవినాయక్, మంగ్లి, బోజ్యానాయక్, అంజి, లిమ్యానాయక్, అశోక్, వెంకటయ్య, శ్రీను, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 6 : తెలంగాణలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.30 లక్షల వ్యయంతో సర్వహంగులతో హాల్ నిర్మాణం చేపట్టామన్నారు. పేదల వివాహ శుభకార్యక్రమాలు జరుపుకోవాలనే సంకల్పంతో కమ్యూనిటీ హాల్ నిర్మించామన్నారు. పట్టణంలోని ప్రతివార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చామన్నారు. పట్టణ ప్రకృతి వనాలు, వైకుంఠధామాలను నిర్మించామన్నారు. గద్వాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గద్వాల పట్టణ రూపురేఖలే మారిపోయాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్, తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం జిల్లా కేంద్రం నుంచి అయిజకు వెళ్లే రహదారి మరమ్మతుల్లో భాగంగా చేపట్టిన బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పూజ చేసి ప్రారంభించారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 500 మందికి పైగా కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, జములమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని 4,5 వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు బీఆర్‌ఎస్‌లోకి చేరగా, ఎమ్మెల్యే గులాబీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప ఉన్నారు.